:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (06.02.2021)

01. పల్లవి : శరణంబితడే సకలము నాకును ।
వెరవున మనసా వెతకవో యితని ॥ ॥ శరణం ॥

02. చరణం : అభయం బొసగేటి యతడెవ్వడు మును ।
యిభరక్షకు డతడెవ్వడు ।
వుభయ విభూతుల కొడయండెవ్వడు ।
ప్రభువతడే నాపాలి దేవుడు ॥ ॥ శరణం ॥

03. చరణం : శరణాగతులకు సరిదాపెవ్వడు ।
యిరవుగ శ్రీపతి యెవ్వడు ।
అరిదుష్టదైత్య హంతకుడెవ్వడు ।
పరమును నతడే నాపాలి దేవుడు ॥ ॥ శరణం ॥

04. చరణం : ఆదిశంఖ చక్రాయుధుడెవ్వడు ।
యేదెస పూర్ణుండెవ్వడు ।
వేదమయుడు శ్రీ వేంకటపతియై ।
పాదాయ నిదె నాపాలి దేవుడు ॥ ॥ శరణం ॥

\- - -